# బొమ్మలు గీయడం ఎందుకు నేర్చుకోవాలి



బి. కిషోర్ కుమార్





ప్రజాశక్తి బుక్‌హౌస్ PSBH

# బొమ్మలు గీయడం
# ఎందుకు నేర్చుకోవాలి?

**బి. కిషోర్ కుమార్**

**ప్రజాశక్తి బుక్‌హౌస్ - తెలంగాణ**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

106967

ప్రచురణ సంఖ్య : 1344

ప్రథమ ముద్రణ : డిసెంబర్, 2014

వెల : ₹ 40/-

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్ - తెలంగాణ

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

బి. కిషోర్ కుమార్

*హౌస్ నెం. 244, జూబ్లీ హిల్స్, నల్లగొండ, నల్లగొండజిల్లా-508 001*

*సెల్ : 9908232369*

బ్రాంచీలు

హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె.), ఇ.సి.ఐ.ఎల్.

నల్గొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం

విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

website : www.psbh.in



# విషయసూచిక










| | | |
|---|---|---|
| | ముందుమాట | 5 |
| | సందేశం | 6 |
| 1. | చిత్రకళ పరిచయం | 7 |
| 2. | చిత్రకళ ఆవశ్యకత | 8 |
| 3. | చిత్రకళ ఉపయోగాలు | 15 |
| 4. | చిత్రకళ శిక్షణ | 21 |
| 5. | బొమ్మల ద్వారా అభ్యసనం | 22 |
| 6. | బొమ్మలు గీయడం సులభం | 26 |
| 7. | డ్రాయింగ్ మెటీరియల్ | 29 |
| 8. | పిల్లల బొమ్మలు | 32 |
| 9. | ప్రముఖ చిత్రకారులు | 36 |



నాకు  చిత్రకళలో ఓనమాలు నేర్పించిన

మా గురువు  **చిత్రగారికి**

సవినయంగా అంకితం

# ముందుమాట

**చి**త్రకళ పట్ల మనలో చాలామందికి సద్భావం లేదు. చాలామంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బొమ్మలు గీయడం ద్వారా చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని బొమ్మలు గీసే పిల్లల్ని తిట్టడం సర్వసాధారణం. పిల్లలలోని సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించే తల్లిదండ్రులు అరుదు.

ఒక పిల్లవాడు ఒక బొమ్మ గీశాడు అంటే అతడు ఒక వ్యాసం రాసినట్లని ఎవరైనా భావిస్తారా?కానీ ఇది నిజం.ఎందుకంటే చిత్రకళ భావవ్యక్తీకరణకు ఉపయోగపడే ఒక భాష వంటిది.పది పేజీల వ్యాసం ఇవ్వలేని ఒక భావాన్ని ఒక చిత్రం ఇవ్వగలదు. అంటే ఒక చిత్రం పదిపేజీల వ్యాసానికి సమానం. ఓనమాలు నేర్చుకోని పిల్లలు సైతం చిత్రకళ ద్వారా వ్యాసాలు రాయగలుగుతారని మనం గుర్తించాలి. ఇందులో వారి అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు, అభిరుచులు, వారి దృష్టిని ఆకర్షించిన అన్నీ అంశాలు వ్యక్తం అవుతాయి. అంతేకాక పిల్లల చిత్రాలలో వారి ప్రతిభ, సృజనాత్మకత, వారి నిశిత పరిశీలనా శక్తిని మనం దర్శించవచ్చు.

సృజనాత్మకత లేని సమాజం వెనుకబడిపోతుంది. నేడు అనేకానేక వినూత్న ఆవిష్కరణలన్నీ మనిషిలోని సృజనాత్మకత మూలంగా జరిగినవే. అలాంటి సృజనాత్మకతను మనం ఎలా అణచివేస్తున్నామో, విద్యార్థి భావి జీవితావసరాలకు అవసరమైన ఒక కళను, ఒక నైపుణ్యాన్ని మనం ఎలా నిర్లక్ష్యం చేస్తున్నామో ఈ పుస్తకం వివరిస్తుంది.

ఈ పుస్తకం చదివిన తర్వాత బొమ్మలు గీయరాని విద్యార్థులు పడే ఇబ్బందులు, చిత్రకళను అభ్యసించడం ద్వారా కలిగే ప్రయోజనాలు తెలుసుకొని తమ పిల్లల్ని నేనూ బొమ్మ గీయగలిగానని గర్వంగా తలెత్తుకొని నిలబడేలా అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తారని ఆశిస్తూ........

**- బొల్లెద్దు కిషోర్‌కుమార్,**

**రచయిత**

# సందేశం

**మ**దిలో మెదిలే వేవేల భావనలను అక్షరాలు ఆవిష్కరించలేకపోవచ్చునేమో గానీ ఓ కుంచె కదలిక సమస్తాన్నీ కళ్ళ ముందు సాక్షాత్కరింపజేస్తుందంటూ చిత్రకళ ఘనతను కీర్తించారు ప్రముఖ సినీ దర్శకులు సత్యజిత్‌రే. నిజమే అనాది నుండి మనిషి తన మనోగతాన్ని గుహల గోడల మీద గీతల రూపంలో మొదలుకొని వినైల్ బోర్డు మీద వ్యాపార ప్రకటనల వరకూ చిత్రాలతోనే ఎదుగుతూ వస్తున్నాడు. బొమ్మలు బతుకుదెరువునివ్వవు. కుంచె కూడెట్టదు అని ఎవరైనా అనుకుంటే అది అపోహ మాత్రమే. ఒక పికాసో, ఒక లియోనార్డో డావిన్సీ తమ కుంచె కదలికలతో చరిత్ర గతినే మార్చారు. తమ సృజనశీలతతో అద్భుతాలను ఆవిష్కరించారు. రవివర్మ రంగులద్దకపోతే రాముడు ఇలా ఉంటాడని మనకు తెలిసేదా! మిద్దె రాములు కుంచె కదపకపోతే పల్లె సోయగాలు కనువిందు చేసేవా! బాపు బొమ్మ గీయకపోతే నవనాయికల రసడోలికలు ఆవిష్కృతమయ్యేవా! అదీ చిత్రకళ గొప్పదనం.

మనం కట్టే బట్ట మొదలు చదివి పడేసే పేపరు వరకు చిత్రకళతో సంబంధం లేనిది ఏదీ లేదు. ఆధునిక కాలంలో ఫ్యాషన్ డిజైనింగ్, ఇంటీరియర్ డెకరేషన్, యానిమేషన్, గేమింగ్, పబ్లిసిటీ డిజైనింగ్... ఇలా ఎన్నో రంగాలలో చిత్రకళ ప్రాధాన్యాన్ని సంతరించుకుంటోంది. నేడు విస్తృత ప్రాధాన్యమూ, ఉద్యోగావకాశాలూ ఉన్న రంగంగా చిత్రకళ గుర్తింపబడుతోంది. కాస్తంత కళాభిరుచి, సృజనాత్మకత ఉంటే ఉన్నత శిఖరాలనధిరోహించడానికి చిత్రకళాభినివేశం తొలిమెట్టుగా పనికి వస్తుంది.

ఊహను, కల్పనను, సృజనాత్మకతను, ఏకాగ్రతను తట్టిలేపి మెరుగుదిద్ది వెలుగులద్దే ఈ చిత్రకళ మన గుండెలో 'తడి' ఆరకుండా చేసి మనిషిని మనిషిగా ఎదగనిస్తుంది. ప్రకృతి ప్రేమికునిగా ఉండనిస్తుంది.

బొమ్మలు గీయడం ఎందుకు నేర్చుకోవాలంటూ పుస్తకం రాసిన కిషోర్ కుమార్ చేయి తిరిగిన చిత్రకారుడిగా పిల్లల ప్రపంచాన్ని సప్తవర్ణశోభితం చేయాలనుకోవడం అభినందనీయం. ఈ పుస్తకం పిల్లలకూ తల్లిదండ్రులకూ ఉపాధ్యాయులకూ ఎంతగానో ఉపయోగపడుతుంది.


**ఎస్. జగన్నాథరెడ్డి**

సంచాలకులు

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.



# 1. చిత్రకళ పరిచయం



అరవై నాలుగు కళలలో చిత్రకళ అతి ప్రాచీనమైనది, ఆదిమానవుడు గుహలలో తను వేటాడబోయే లేదా వేటాడిన జంతువుల చిత్రాలను గోడలపై గీసేవాడు వీటినే మనం కుడ్యచిత్రాలు అంటున్నాం. నాటినుంచి నేటి దాకా సజీవంగా ఉంటూ ప్రపంచమంతా విస్తరించిన కళ చిత్రకళ. నాటి కుడ్య చిత్రాల నుంచి నేటి డిజిటల్ పెయింటింగ్‌ల దాకా చిత్రకళా వికాసం జరుగుతూనే ఉంది. ఆనాటి మనిషికి ప్రకృతిలో లభించే రాళ్ళు, చెట్ల ఆకుల నుంచి తీసిన రసాలే రంగులు. తామ నివసించే గుహల కుడ్యాలే కాన్వాసులు కాలక్రమంలో చిత్రకళకు ఆదరణ కరువైనా, చిత్రకళ అభ్యాసాన్ని ఎవరూ ప్రోత్సహించకున్నా కళాకారులు పుడుతూనే ఉన్నారు. అద్భుతమైన చిత్రాలు సృష్టించి ప్రముఖ చిత్రకారులుగా చరిత్రలో నిలిచి భావి చిత్రకారులకు ఆదర్శంగా మారిన కళాకారులెందరో ఉన్నారు. పరిశీలన, అనుకరణ, అభ్యాసం ద్వారా ఎవరైనా ఈ కళను నేర్చుకోవచ్చు.





# 2. చిత్రకళ ఆవశ్యకత

**వి**ద్యార్థులు బొమ్మలు గీస్తుంటే వారిలోని సృజనను గుర్తించి అభినందించి ప్రోత్సహించే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అతి తక్కువ మంది. పాఠశాలలో విద్యార్థులు చిత్రకళను అభ్యసించడానికి డ్రాయింగ్‌లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అతి కొద్దిమంది మాత్రమే ఉన్నారు. విద్యాహక్కు చట్టం కళలలో కూడా శిక్షణ ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తించడం హర్షించదగ్గ విషయమే అయినా గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలలో డ్రాయింగ్ టీచర్‌ల నియామకం చేపట్టడం లేదు. సబ్జెక్టు బోధించే టీచర్‌లకు డ్రాయింగ్‌లో శిక్షణ లేదు. మరి మనం డ్రాయింగ్‌లో ఏ విధమైన శిక్షణ ఇవ్వకుండా పదవ తరగతి పరీక్షలలో బొమ్మ గీసి భాగాలు గుర్తించండి అని ప్రశ్నలు ఇచ్చి పిల్లల పట నైపుణ్యాన్ని పరీక్షించడం ఎంతవరకు సమంజసమో విద్యావంతులు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రాథమిక విద్యలో డ్రాయింగ్‌లో సరైన శిక్షణ లేకపోవడం వల్ల మెడిసిన్ చదవాలనుకున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ బై.పి.సి.లో బోటనీ జువాలజీ బొమ్మలు గీయలేక అవస్థలు పడుతుంటారు. ఇంజనీరింగ్ చదవాలనుకున్న విద్యార్థులు ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ డ్రాయింగ్ సబ్జెక్టులో వివిధ రకాల టూల్స్ డ్రాయింగులు గీయలేక ఇబ్బంది పడుతుంటారు. యానిమేషన్ రంగం, ఫ్యాషన్ డిజైనింగ్ రంగాలలో చిత్రకారుల కొరత. ఇలా విద్యార్థుల భావి జీవితాలకు అవసరమైన ఒక నైపుణ్యాన్ని మనం నిర్లక్ష్యం చేస్తున్నాం.

నేడు అనేక రంగాలలో చిత్రకళ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా విద్యారంగం, ఇంజనీరింగ్, యానిమేషన్ రంగం, వైద్యరంగం, ఫ్యాషన్ డిజైనింగ్, పత్రికా రంగాలలో చిత్రకళ అవసరం ఎంతో ఉంది.

## విద్యాబోధనలో చిత్రకళ పాత్ర




విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం పిల్లల్లో అమూర్త చింతనా సామర్థ్యం (Obstract thinking ability) తక్కువగా ఉంటుంది. అంటే వారు వారి కళ్ళముందు కనిపించే వాటిని గురించి మాత్రమే ఆలోచించటం లేదా వివరించటం చేయగలరు. వారి కళ్ళ ముందు కనిపించని వాటిని గురించి ఆలోచించటం లేదా వివరించటం చేయలేరు.

ఉదా :

A కంటే B పెద్దది. C కంటే D పెద్దది. కాని DB కంటే చిన్నది ఐన అన్నిటికంటే పెద్దది ఏది? అని అడిగితే సమాధానం చెప్పలేరు.




ఇదే ప్రశ్నను క్రింది చిత్రం ద్వారా ప్రదర్శించి దీనిలో అన్నిటికంటే పెద్దది ఏది? అని అడిగితే తేలికగా సమాధానం చెప్పగలరు.

కాబట్టి ఎలాంటి సంక్లిష్ట విషయాన్నయినా సులభంగా అర్ధం అయ్యేలా బోధించటానికి చిత్రాలు అవసరం.

అంతేకాక ఈ క్రింది ఉదాహరణను  పరిశీలించండి

ఉదా : 1. రాముడు బడికి వెళ్ళాడు.

2. చేపుముతలపసబీదమరి.

ఈ రెండు వాక్యాలను విద్యార్థులచే చదివించి అరగంట తర్వాత రాయమంటే అర్ధవంతమైన మొదటి వాక్యాన్ని రాయగలడు కాని అర్ధరహితమైన రెండవ వాక్యాన్ని రాయలేడు. ఎందుకంటే  విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం  అర్ధమైన విషయాలు ఎక్కువకాలం గుర్తుంటాయి, అర్ధంకాని విషయం ఎక్కువకాలం గుర్తుండదు. కనుక విషయం సులభంగాఅర్ధం అయ్యేలా, ఎక్కువకాలం గుర్తుండేలా

## ఇంజనీరింగ్ రంగంలో చిత్రకళ పాత్ర






బోధించాలంటే విషయాన్ని చిత్రాల ద్వారా వివరించాలి. తద్వారా నాణ్యమైన విద్యను అందించి విద్యా ప్రమాణాలు పెంచవచ్చు.

నేడు అత్యంత ప్రాధాన్యమున్న రంగాలలో ఇంజనీరింగ్ రంగం ఒకటి. ఇంజనీరింగ్ చదవాలనుకున్న విద్యార్థులు మెదటి సంవత్సరంలో ఇంజనీరింగ్ డ్రాయింగ్ పాస్ కావలసి ఉంటుంది. ఇందులో టూల్స్ డిజైనింగ్ ఉంటుంది. అంటే వివిధ రకాల వస్తువుల బొమ్మలు గీయాల్సి ఉంటుంది. చాలామంది విద్యార్థులకు ప్రాథమిక విద్యలో డ్రాయింగ్‌లో సరైన శిక్షణ లేక చాలా ఇబ్బంది పడుతుంటారు, ఎక్కువ మార్కులు పొందలేక ఫెయిల్ అవుతుంటారు.

## యానిమేషన్ రంగంలో చిత్రకళ పాత్ర







నేడు ఎక్కువమంది ఆసక్తి చూపుతున్న రంగం యానిమేషన్ రంగం. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక యానిమేషన్ చిత్రాలు నిర్మితమౌతున్నాయి. టామ్ అండ్ జెర్రి, చోటా భీం వంటివి టూడీ చిత్రాలైతే జురాసిక్‌పార్క్, ఐస్ ఏజ్, అవతార్ వంటివి త్రీడీ చిత్రాలు. ఇందులో ఒక సన్నివేశం

కొరకు వందల చిత్రాలు  చిత్రకారులు గీయాల్సి ఉంటుంది. ఈ రంగంలో చిత్రకారుల కొరత అధికంగా ఉంది. ఈ రంగంలో ప్రవేశించాలనుకుంటే బొమ్మలు గీయగలిగి  ఉండాలి లేదా గీయడం నేర్చుకోవాలి. ఈ రంగంలో బొమ్మలు గీయగలిగిన వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనికొరకు అనేక శిక్షణా సంస్థలు టూడీ, త్రీడీ యానిమేషన్, మాయాలలో శిక్షణ ఇస్తున్నాయి.

## వైద్య రంగంలో చితక్రళ పాత్ర













వైద్యరంగం లోనికి ప్రవేశించాలంటే  రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ బై.పి.సి. గ్రూపులో అనేక వృక్ష, జంతువుల బాహ్య, అంతర భాగాల చిత్రాలు రికార్డ్సులలో గీయాల్సి ఉంటుంది. విద్యార్థులకు బొమ్మలు గీయడానికి ఆసక్తి లేకపోయినా, ప్రాధమిక విద్యలో డ్రాయింగ్‌లో సరైన శిక్షణ లేకపోయినా విద్యార్థులు చాలా ఇబ్బందికి గురౌతారు. తద్వారా మంచి మార్కులు పొందలేకపోతారు.

## ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో చిత్రకళ పాత్ర




**ఆ**ధునిక ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా వస్త్రధారణ విషయంలో అందరూ ఆసక్తి కనబరచడం వలన ఈ రంగానికి డిమాండ్ బాగా వుంది. నలుగురిలో ప్రత్యేకంగా, అందంగా కనిపించడానికి అందరూ ఆసక్తి చూపిస్తారు. మనం వేసుకున్న డ్రస్ మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఫ్యాషన్ డిజైనింగ్‌ను వృత్తిగా స్వీకరించాలనుకున్న వారు వివిధ రకాల డ్రస్‌ల స్కెచ్‌లు, మనుష్యుల బొమ్మలు వేయాల్సి ఉంటుంది. కనుక వారు డ్రాయింగ్ నేర్చుకోవలసిన అవసరం ఏర్పడుతుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bommalu+Geeyadam+Yenduku+Nerchukovali**

* * *